

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

05 డిసెంబర్ 2025 పేజీలు : 08 శుక్రవారం




# జల దిగ్బంధం

- నిండుకుండల సాగు నీటి చెరువులు
- 60 టీఎంసీల స్థాయికి కండలేరు జలాశయం
- ఉధృతంగా ప్రవహిస్తున్న సాగునీటి చెరువుల కలుజులు
- భయం గుప్పెట్లో రాపూరు ప్రజలు
- కాలనీలలోకి చేరిన వర్షపు నీరు
- విషపురుగుల భయంతో ఆందోళనలో ప్రజలు
- 5 రోజులుగా ఎడతెరిపి లేకుండా దిత్వా తుఫాన్ వర్షాలు

రాపూరు, మేజర్‌న్యూస్ :

గడచిన ఐదు రోజులుగా దిత్వా తుఫాన్ తీవ్ర ప్రభావం నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దిత్వా తుఫాన్ కారణంగా మండల వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. రేయి పగలు అనే తేడా లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జనజీవనం స్తంభించిపోయింది. వర్షాలకు కొన్ని కాలనీలు పూర్తిగా జలదిగ్బంధంలో ఇరుకున్నాయి. మండలంలోని అన్ని సాగునీటి చెరువులు కొన్ని చెరువులు పూర్తి సామర్థ్య స్థాయికి చేరుకోవడంతో చెరువుల కలుజులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆయా చెరువుల సమీపంలో ఉండే గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కొన్ని నివాస గృహాల్లోకి వరద నీరు చేరుకోవడంతో

-మిగతా 2లో

# తగ్గని వర్షం..

## బిక్కుబిక్కుమంటున్న జనం

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల్లోని జనం బిక్కుబిక్కుమంటున్నారు. తుఫాను ప్రభావంతో చాలాచోట్ల వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నగరంలోని ప్రధాన రహదారులు కూడా జలమయంగా మారాయి. కెవిఆర్ పెట్రోల్ బంకు, మాగుంట లేఔటు, సండే మార్కెట్, తదితర ప్రాంతాలతో పాటు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని పలుప్రాంతాల్లో వరద నీరు చేరడం తో ప్రజలు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో గురువారం కురిసిన వర్షానికి చాలా రోడ్లుపై నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల రాకపోకలు కూడా సక్రమంగా లేనివిధంగా జలమయంగా మారాయి. ఇళ్లల్లోకి, స్కూళ్లలో కూడా నీళ్లు రావడంతో

-మిగతా 2లో



### తుఫాన్ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన

# ఎమ్మెల్యే సోమిరెడ్డి

రైతులకు అండగా నిలుస్తామని హామీ



వెంకటాచలం, మేజర్‌న్యూస్ :

సర్వేపల్లి నియోజకవర్గంపై తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వేలాది ఎకరాల్లోని పంటలు, నారుమడులు విస్తృతంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో వెంకటాచలం మండలం తాటిపర్తిపాళెం, ఎగువమిట్ట, పూడిపర్తి గ్రామాలు ముంపు పరిస్థితిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం

-మిగతా 2లో




### అనారోగ్య బాధితులకు

# పునర్జన్మ ప్రసాదిస్తున్నాం

- అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, బిల్డింగులు కట్టడమే కాదు.. ఆపదలో ఉన్న వారి కన్నీళ్లు తుడవడమే..
- 45 మందికి రూ.37 లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

2లో

### పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరచడమే

# ప్రభుత్వ లక్ష్యం



- ప్రభుత్వ సేవలు సులభతరం చేయడమే సంకల్పం
- డీఎల్‌డీవో కార్యాలయాల ఏర్పాటు
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరచడం లక్ష్యంగా, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభతరం చేయడం సంకల్పంగా డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రి ఆనం పేర్కొన్నారు.

వివరాలు 06లో

# అనారోగ్య బాధితులకు పునర్జన్మ ప్రసాదిస్తున్నాం

- నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఎంపీ సహకారంతో 11 మందికి 9 లక్షల చెక్కుల పంపిణీ
- అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, బిల్డింగులు కట్టడమే కాదు.. ఆపదలో ఉన్న వారి కన్నీళ్లు తుడవడమే..
- 45 మందికి రూ.37 లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. పేదవాడి ఆరోగ్యానికి ఏలోటు రానీయకుండా అనారోగ్య బాధితులను ఆదుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని ఆమె నివాసంలో 20వ విడతగా కోవూరు నియోజకవర్గానికి చెందిన 45 మందికి 37 లక్షల రూపాయలు, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో మరో 11 మందికి దాదాపు 9 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు లక్షలాది మంది అనారోగ్య బాధితులకు పునర్జన్మ ప్రసాదిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 20 విడతలుగా 533 మంది అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 6 కోట్ల 50 వేలు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. పేదవాడి ఆరోగ్యానికి ఏలోటు రానీయకుండా అనారోగ్య బాధితులను ఆదుకుంటున్న గొప్ప మనసున్న నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు అని ఆమె ప్రశంసించారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, బిల్డింగులు కట్టడమే కాదని, ఆపదలో ఉన్నోళ్ల కన్నీళ్లు తుడవడమే నిజమైన అభివృద్ధిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. పేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదు, ఆపదలో సాయం చేసేవారు లేకపోవడమని ఆ లోటును చంద్రబాబు నాయుడు తీరుస్తున్నారన్నారు. క్యాన్సర్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యల వంటి పెద్ద ఆపదలు వచ్చినప్పుడు కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు కట్టలేని పేదలకు చంద్రబాబు నాయుడు ఒక పెద్ద దిక్కుగా నిలుస్తున్నారని, ఇది మంచి ప్రభుత్వం, పేదలను ఆదుకునే ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కొడవలూరు, విడవలూరు, కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డిపాళెం మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, బత్తల హరికృష్ణ, పాశం శ్రీహరి రెడ్డి, ఆవుల వాసు, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులను పరామర్శించిన ఆయన.. పంట నష్టంతో ఇబ్బందులు పడుతున్న ప్రతి రైతు కుటుంబానికి, అలాగే తుఫాను కారణంగా కష్టాల్లో ఉన్న పేదలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నష్టాలను త్వరితగతిన అంచనా వేయించి, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడానికి గత వైసీపీ ప్రభుత్వంలోని కాకాణి గోవర్ధన్ రెడ్డి అండ్ బ్యాచ్ నిర్లక్ష్యమే కారణమని సోమిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పనులు చేయకుండానే బిల్లులు క్లియర్ చేసుకోవడం వల్ల కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు పాడైపోయాయని, అందువల్లనే ముంపు తీవ్రత మరింత పెరిగిందని మండిపడ్డారు. ఈ పర్యటనలో పీఏసీఎస్ చైర్మన్ రాపూరు రాధాకృష్ణమ నాయుడు, సర్వేపల్లి తెనాలి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ నాగార్జున రెడ్డి, జనసేన పార్టీ సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, నిక్కుదాల రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తగ్గని వర్షం.. బిక్కుబిక్కుమంటున్న జనం

*(మొదటి పేజీ తరువాయి)*

అక్కడివారు ఇబ్బందులు పడ్డారు. నగర పాలక సంస్థ అధికారులు ఒకపక్క యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నప్పటికీ వర్షం కురుస్తున్నదంతో ఏం చేయలేని పరిస్థితి కొన్ని చోట్ల ఏర్పడింది. చాలా చోట్ల పారుదలకు వీలు లేని విధంగా డ్రైనేజ్ సిస్టం ఉండడంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. మొత్తం మీద వర్షం దెబ్బకి లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు.

## ఏపీలో ఎస్‌హెచ్‌జీలు నిర్వహిస్తున్న మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ఎన్ని ?



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఎన్నని, ముఖ్యంగా నెల్లూరులో ఎన్ని ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. రాష్ట్రమంతటా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువుల మార్కెట్ లింకేజీలపై ప్రభుత్వం ఏవైనా అంచనాలు నిర్వహించిందా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, సాంప్రదాయ పరిశ్రమల పునరుద్ధరణ నిధి పథకం వంటి పథకాల కింద స్వయం సహాయక సంఘాల నేతృత్వంలోని సంస్థలకు మద్దతుగా కేటాయించిన నిధుల వివరాలు కోరారు. అలాగే రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు అందుతున్న డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత శిక్షణ, అందుకోసం కేటాయించిన నిధుల వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమల రిజిస్ట్రేషన్ కోసం ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను 2020 జులై 1న ప్రారంభించామని, అప్పటి నుంచి నవంబర్ 30, 2025 నాటికి ఉద్యమ్ పోర్టల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌హెచ్‌జీల తరఫున 1,30,171 మైక్రో ఎంటర్ప్రైజెస్ నమోదు అయ్యాయని తెలిపారు. ఇక నెల్లూరులో 5,198 మైక్రో ఎంటర్‌ప్రైజెస్ నమోదయ్యాయన్నారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం దీనదయాళ్.. అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద విస్తృతమైన క్షేత్ర అధ్యయనాలను నిర్వహించిందని చెప్పారు. దీని ద్వారా ఇ-కామర్స్, ఎస్ఏఆర్ఏఎస్ ప్రదర్శనలు, ఇతర మార్కెటింగ్ మార్గాల ద్వారా అమ్మకాలను ప్రోత్సహించడానికి, విక్రేతల ను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటివరకు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో రాష్ట్రంలో 12864 మంది విక్రేతలు 31466 ప్రోడక్ట్స్‌కు రిజిస్టర్ చేసుకోగా 7114 మంది ఆన్‌బోర్డ్ అయ్యారని చెప్పారు. ఇక నెల్లూరు జిల్లాలో 541 మంది 1427 ప్రోడక్ట్స్ రిజిస్టర్ చేసుకోగా.. 260 మంది ఆన్ బోర్డ్ అయినట్లు చెప్పారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ.. తన క్షేత్ర కార్యాలయాల ద్వారా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ప్రయోజనాలపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎంఎస్ఎంఈ పరిశ్రమ విభాగాలు, బ్యాంకులు, ఇతర ఎంఎస్ఎంఈ వాటాదారుల సమన్వయంతో వర్క్‌షాప్‌లు, మీడియా, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అనేక అవగాహన ప్రచారాలను నిర్వహిస్తుందన్నారు. దీని ద్వారా మహిళలతో సహా వాటాదారుల భాగస్వామ్యం పెరుగుతుందని, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు, బ్యాంకుల గ్రామీణ శాఖల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## జల దిగ్బంధం

*(మొదటి పేజీ తరువాయి)*

బయటికి రాలేక అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు. చెత్త చదరాలు వ్యర్థపదార్థాలు, కుళ్ళిన మురిగినీరు నేరుగా ఇళ్లల్లోకి ప్రవహిస్తున్నడంతో ప్రజలు ఆరోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విష పురుగులు, పాములు నేరుగా గృహాల్లోకి ప్రవేశిస్తున్నాయి. గడచిన ఐదు రోజులుగా దిత్వా తుఫాను నేపథ్యంలో వాడవాడలో జలగ్బంధంలో ఇరుక్కున్నాయి. అయినప్పటికీ జిల్లా, మండల స్థాయి అధికారులు కానీ, పాలకులు గానీ ఆయా ప్రాంతాలను సందర్శించి ధైర్యం చెప్పిన సందర్భాలు లేవు. తూతూ మంత్రంగా అధికారులు కొన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిండికుండలా మారాయి. కండలేరు జలాశయము సామర్థ్యం 60 టీఎంసీలకు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పొదలకూరు మండలం పులికల్లు దగ్గర కండలేరు జలాశయాన్ని సందర్శించి గంగ అధికారులతో పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పరిస్థితిని సమక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను నిర్దేశించిన సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. రాపూరు పంచాయతీలో లక్ష్మీపురం, దళితవాడలు మల్లమ్మగుంట ఆంజనేయపురం, సైదాపుపల్లి, రామిరెడ్డిపల్లి, మసీదుపేట, నవాబుపేట, మద్దిలమడుగు, పట్టణంలోని సిద్దలయ్య సెంటర్, బజారువీధి, తూర్పు, పడమర అగ్రకట్ట ప్రాంతాలు, కొత్తపేట, తూర్పువీధి పడమటవీధి, మసీదు వీధి తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. దాదాపుగా అన్ని గృహాల్లోకి వర్షపు చేరడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. కొందరు గృహాలను వదిలి సురక్షితమైన వాళ్ళ బంధువుల గృహాలకు వెళ్లిన నేపథ్యం కూడా ఉంది. అయితే రాపూరు పట్టణం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకున్న పరిస్థితులు దృష్ట్యా ఏ ఒక్క అధికారి కూడా స్థానిక ఆయా ప్రాంతాలకు చేరుకొని ప్రజలకు ధైర్యం చెప్పిన పాపాన పోలేదు. వయో వృద్ధులు, పసి పిల్లలు బిక్కుబిక్కుమంటూ జనజీవన సాగించారు. కూలి ప్రధాన జీవనాధారంగా సాగించే ఈ ప్రాంత ప్రజలు గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా దిత్వా తుఫాన్ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పనులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే పరిస్థితి మరో రెండు రోజులు కొనసాగితే నిండుకుండల చేరుకున్న చెరువులన్నీ ఒక్కసారిగా తెగిపోయి గ్రామాలు గ్రామాలుగా కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో మట్టి రోడ్లు చిత్తడిగా మారి అడుగు వేసేందుకు ప్రజలు భయపడుతున్న పరిస్థితులు ఉన్నాయి. మొత్తానికి దిత్వా తుఫాన్ తీవ్ర ప్రభావంతో మండలంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోజు పార్టీ దినసరి కూలీలు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## 60 టీఎంసీల సామర్థ్యానికి చేరువలో ఉండలేరు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రధాన జలాశయమైన కండలేరు డ్యాం దిత్వా తుఫాన్ నేపథ్యంలో 60 టీఎంసీల సామర్థ్యానికి అతి సమీపానికి చేరుకుంది. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు అనే పద్యంలో ఇప్పటికే కండలేరు జలాశయానికిగత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు అనే పద్యంలో ఇప్పటికే కండలేరు జలాశయానికి 59.76 టీఎంసీల నీరు చేరుకుందని కండలేరు జలాశయం అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్ బుధవారం తెలియజేశారు. కండలేరు జలాశయం యొక్క పూర్తి సామర్థ్యం 83.28 టీఎంసీలు అయితే ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దాదాపుగా 60 టీఎంసీల నీరు కండలేరుకు చేరుకోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సూచనల మేరకు పిన్నేరు వాగులోకి 1000 క్యూసెక్కుల నీరుని పెంచడం జరిగిందని ఏఈ అనిల్ కుమార్ తెలియజేశారు. అదేవిధంగా రాపూర్ మండలంలోని సంక్రాంతిపల్లిలోని పిక్-అప్-వేరు నుండి పిన్నేరు వాగులోకి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని ఏఈ చెప్పారు. వర్షాల కారణంగా కండలేరు రిజర్వాయర్లో ప్రస్తుత నీటి పరిస్థితి పెరుగుతున్న నీటి మట్టాల దృష్ట్యా చర్యలు తీసుకుంటున్నామని ఏఈ చెప్పారు. జలాశయంలోకి నిరంతరం వచ్చే నీటిప్రవాహాన్ని బట్టి విడుదల పరిమాణం మరింత పెరుగుతుందని ప్రజలకు ఆయన తెలియజేశారు. నదీ తీర వెంబడి, సిబ్బంది దిగు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఈ అనిల్ కుమార్ సూచించారు.

# జీనియస్ బుక్ రికార్డ్ సొంతం చేసుకున్న నారాయణ విద్యార్థిని



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఏసీ నగర్ నందు గల నారాయణ ఒలంపియాడ్ ఈ టెక్నో స్కూల్‌లో 6వ తరగతి ఆభ్యసిస్తున్న విద్యార్థిని సుద్దపల్లి భాస్విత, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. తాను నరుకూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో నిర్విరామంగా 12 గంటలకు పైగా భరత నాట్యాన్ని ప్రదర్శించి ఈ రికార్డులను సొంతం చేసుకుంది. భరతనాట్యం ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గురువారం విద్యార్థిని భాస్వితను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ.. విద్యార్థిని భాస్విత తమ పాఠశాల విద్యార్థిని కావడం నెల్లూరు జిల్లాకే గర్వకారణమన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇటువంటి కల్చరల్ ఆక్టివిటీస్, క్రీడా పోటీలు, స్కిల్ డెవలప్మెంట్ యోగ వంటి కార్యక్రమాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. 6వ తరగతి విద్యార్థిని భాస్విత రికార్డులు సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని అభినందించి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థి కృషి, ప్రతిభ భవిష్యత్తులో ఇంకా పెద్ద విజయాలకు నాంది అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వతరగతి ఇన్‌చార్జ్ నీలిమ, ఆర్ఐ ఆదిశేషయ్య పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాలలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలను పర్యవేక్షిస్తూ కమిషనర్ వైఓ నందన్ గురువారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. స్థానిక నేషనల్ హైవే కార్యాలయం సమీపంలోని చంద్రబాబు నగర్‌కు వెళ్లే మార్గంలో మేజర్ డ్రైన్ కాలువలో వరద నీటి ప్రవాహాన్ని కమిషనర్ పరిశీలించారు. స్థానికంగా తల్పగిరి కాలనీ తోపాటు వివిధ ప్రాంతాలలో రోడ్లపై నిలిచిన వరద నీటి ప్రవాహాన్ని డ్రైను కాలువల ద్వారా తొలగించేందుకు అవసరమైన చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టి వరద నీరు సాఫీగా ప్రవహించేంత వరకు పనులను కమిషనర్ పర్యవేక్షించారు. స్థానిక వైయస్సార్ నగర్ మార్గంలో కల్వర్టు బ్రిడ్జి వర్షపు నీటి ప్రవాహానికి కుంగడంతో సమాచారం తెలుసుకుని అప్రమత్తమైన కమిషనర్ ఆ ప్రాంతానికి చేరుకొని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నివారించి మరమ్మత్తు పనులకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కండలేరు జలాల్లో మునిగిన తిరుమలమ్మపాళెం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలోని తిరుమలమ్మపాళెం గ్రామం కండలేరు ప్రాజెక్ట్ జలాలతో పూర్తిగా చుట్టుముట్టబడింది. రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో గ్రామస్తులు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనలతో అధికారులు వెంటనే బోటును ఏర్పాటు చేశారు. గ్రామస్తుల రాకపోకలు, అవసరమైన సరఫరాలు అలాగే సహాయచర్యలకు బోటు సేవలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు తరచూ ఎదుర్కొనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలిపించినట్లుగా ఎమ్మెల్యే సోమిరెడ్డి గుర్తుచేశారు. అయితే పనులు ప్రారంభ దశలో ఉన్నప్పుడే ప్రభుత్వం మారడంతో బ్రిడ్జి నిర్మాణాన్ని కాకాణి గోవర్ధన్‌రెడ్డి అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో తిరుమలమ్మపాళెం ప్రజలకు శాశ్వత విముక్తి కల్పించేందుకు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని ముఖ్య ప్రాధాన్యతగా తీసుకుంటామని ఎమ్మెల్యే సోమిరెడ్డి స్పష్టం చేశారు.

## రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకుంటుందని ఆ దిశగా ప్రభుత్వంతో మాట్లాడతామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నష్టపోయిన రైతాంగానికి భరోసా కల్పించారు. గురువారం ఆయన నారికేళ్ళపల్లి, బండ్లపాలెం ప్రాంతాల్లో నీట మునిగిన గృహాలను పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడి బాధిత కుటుంబాలకు సరుకులు పంపిణీ చేశారు. నెల్లూరు ముత్తుకూరు రోడ్డు మార్గంలో బుడ్డీ డ్రైయిన్‌లో వరద నీటిని ఎమ్మెల్యే చూశారు. అధికంగా రైతులు నష్టపోయినట్లు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్‌కుమార్ శర్మ ఎమ్మెల్యే సోమిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన డీడీఓ కార్యాలయాలు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** గ్రామీణ పాలనను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా డీడీఓ కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీ గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జ్ ఎంపీడీవో కే.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ.. డీడీఓ కార్యాలయాల ప్రారంభం గ్రామీణ పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను మరింత బలపరుస్తుంది. పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరుకు ఇది కొత్త ఊపునిస్తుంది" అని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం, ప్రజా సేవల అందుబాటులో మెరుగుదల, శాఖల మధ్య సమన్వయం పెరగడం వంటి అనేక రంగాల్లో ఈ కార్యాలయాలు కీలక మలుపు కానున్నాయని ఆయన తెలిపారు.

## డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం నందు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయమున పక్కన పాత ఈ సేవ భవనం నందు గురువారం రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే శిలాఫలకంను ఆవిష్కరణ గావించారు. అనంతరం డీడీఓ కార్యాలయ భవనం నందు ఉన్న డీడీఓ ఛాంబర్, డిఎల్‌పిఓ ఛాంబర్, ఏపీడి ఛాంబర్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కావలి రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.వంశీకృష్ణ కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, డివిజన్ పరిధిలో పది మండలాల మండల పరిషత్ అధికారులు, అడిషనల్ ప్రోగ్రాం అధికారులు, మండల పరిషత్ అధ్యక్షులు, అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజనులకు భోజనం ఏర్పాటు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ప్రవేటు వైద్య కళాశాల దాతృత్వంతో గిరిజన కుటుంబాలకు గురువారం భోజనం సరఫరా కార్యక్రమం జరిగింది. బ్రహ్మదేవి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా కాలువ గట్టుపైన నివసిస్తున్న గిరిజనులు వర్షాకాలంలో ఆకలికి అలమటిస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్యం భోజన సదుపాయాన్ని ఆ కుటుంబాలకు కల్పించింది. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా ఉంటామని టీడీపీ నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అంకయ్య, వెంకటరమణయ్య, విష్ణువర్ధన్ రావు, వీఆర్వో నారాయణ, పంచాయతీ కార్యదర్శి లెనిన్, తెలుగు యువత కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక ఎస్ 2 థియేటర్ల మార్గం నుంచి రామలింగాపురం అండర్ బ్రిడ్జి వరకు డ్రైన్ కాలువల ద్వారా ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహాన్ని అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. డ్రైన్ కాలువలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను యుద్ధప్రాతిపదికన తొలగించి డ్రైన్ కాలువ ప్రవాహాన్ని పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించి, అక్రమ నిర్మాణాల తొలగింపు పనులను కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. అనంతరం స్థానిక సండే మార్కెట్ ప్రాంతంలోని సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం పరిసర ప్రాంతాలలో రోడ్లపై చేరిన వర్షపు నీరు సాఫీగా డ్రైవ్ కాలువల ద్వారా ప్రవహించేందుకు అవసరమైన ఏర్పాట్లను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్ రావు, నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, సిటీ ప్లానర్ రఘునాథరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతు జానీ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో పర్యటించిన టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి గురువారం పర్యటించారు. నెల్లూరు రామలింగాపురం బ్రిడ్జి వద్ద వాహనాల రాకపోకలను పునరుద్ధరిస్తామని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. గత మూడు గంటలుగా బ్రిడ్జి వద్ద వరద నీరు పంపే సహాయ చర్యలను కార్పొరేషన్ అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు నగర పరిధిలోని విజయ మహల్ గేటు మూడు హాల్ వీధి నుంచి వరద ప్రవాహం ఒక్కసారిగా అధికంగా రావడం డ్రైనేజీ కాలువలు ఆక్రమణల వల్ల పూడిపోవడంతో వరద ప్రవాహం మొత్తం రామలింగా పురం బ్రిడ్జి వద్ద చేరిపోయిందన్నారు. తాము ఎంతో వ్యూహాత్మకంగా వీఆర్సి, మద్రాసు బస్టాండు ఆ పై ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు బ్రిడ్జి వద్ద నిలవకుండా కాలువల ద్వారా బయటకు పంపేలా నిర్మాణం చేశామన్నారు. దిత్వా తుఫాను వల్ల వరద నీరు ఎక్కువగా ఉండటంతో ఊహించని విధంగా విజయ మహల్ గేటు నుంచి ప్రవాహం ఈ బ్రిడ్జికి చేరిందన్నారు. దీనిపై మంత్రి నారాయణతో కూడా మాట్లాడామన్నారు. నగర పరిధిలో వచ్చే ప్రవాహం మొత్తం డ్రైనేజీల ద్వారా బయటికి వెళ్లకుండా రామలింగాపురం బ్రిడ్జి వద్దకు వస్తున్న విషయాన్ని మంత్రి నారాయణ కూడా గుర్తించారని దీనికి సంబంధించి నిధులు కూడా మంజూరు చేశారన్నారు. వర్షం తగ్గగానే రెండు రోజుల్లో ఈ పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ స్వయంగా చెప్పారన్నారు. సహాయ చర్యలను పరివేక్షిస్తున్నామని, కార్పొరేషన్ అధికారులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని మరో గంటలోగా ఈ ప్రాంతంలో నిలిచిన వరదనీటి ప్రవాహాన్ని పూర్తిగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకుంటు న్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి కార్పొరేషన్ ఈఈ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంధం వెదజల్లుతున్నా.. పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ట్రంకు రోడ్డు నడి బోర్డులో నడిబొడ్డున ఉన్న కావలి ఆర్టీసీ బస్టాండ్‌లో నిరంతరం కొన్ని వేలమంది ప్రయాణికులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ అక్కడ నిరంతరం దుర్గంధం వెదజోల్లుతున్నప్పటికీ ఆర్టీసీ ఉన్నత అధికారులు తమకేమీ పట్టినట్లుగానే ఉంటున్నారని ప్రయాణికుల ప్రయాణం సుఖవంతంగా ఉండాలని ఆర్టీసీ అధికారులు కోరుకోవడం లేదని ప్రయాణికుల నుంచి వస్తున్న వాదన ఇంకా వివరాల్లోకెళ్తే కావలి ఆర్టీసీ బస్టాండు నిరంతరం దుర్గంధం వెదజల్లుతూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండి ప్రయాణానికి ఇటు చుట్టుపక్కల ప్రాంతాల వారికి వ్యాధులు సోకే అవకాశం ఉంది. ప్రస్తుతం డిపో మేనేజర్ ఈ బస్టాండు పరిసర ప్రాంతాలను పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం అని వాదనలు వినిపిస్తున్నాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ ప్రస్తుత డిపో మేనేజర్ ప్రయాణికుల సౌకర్యార్థం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఇటు ప్రయాణికులు, ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఎక్కడ చూసినా చెత్త,చెదరం మురుగు వాసన, అసలే కురిసిన భారీ వర్షాలకు ఆ ప్రాంతం అంతయు కలుషితమైపోయి అనేకమైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు మాత్రంఅవి ఏమి పట్టనట్లుగా ఉంటున్నట్లు సమాచారం. ప్రయాణికులకి ప్రజలకు అంటూ వ్యాధులు వస్తే బాధ్యత ఆర్టీసీ డిపో మేనేజర్ వహిస్తారా..? ఈ విషయంపై ఆర్టీసీ డిఎంకి చరవాణి ద్వారా సమాచారం అందించడానికి ప్రయత్నించినప్పటికీ వారు అందుబాటులో లేరు. కావలి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ లో అధికారులు ఉన్నారా.. లేరా.. ఉంటే ఆర్టీసీ బస్టాండు ఇంత అపరిశుభ్రంగా ఉంటుందా..? అనేది ప్రజల్లో మిలియన్ ప్రశ్న..? అంతేకాకుండా ఆర్టీసీ డిఎం పేపర్లలో ప్రకటనలు, ఫోటో లకు మాత్రమేనా..? అనే భావన ప్రజల్లో ఉందని ఈ విషయంపై నెల్లూరు జిల్లా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని కావలి ఆర్టీసీ బస్టాండు పై అధికారులపై కాస్త దృష్టి పెడితే బాగుంటుందని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

# డీడీఓలు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి : జడ్పీ చైర్ పర్సన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** డీడీఓలు అంకితభావంతో పనిచేసి ప్రజలకు మేలు చేకూరేలా త్వరితగతిన సమస్యలు పరిష్కార దిశగా పని చేయాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో వున్న నెల్లూరు డివిజనల్ దెవలప్మెంటు అధికారి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఎల్.శ్రీధర్ రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి డి.వసుమతి, ఇతర సిబ్బందికి కలిసి ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ పాలన మరింత సులభతరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వారు రాష్ట్రంలో మొత్తం 77 డివిజనల్ దెవలప్మెంటు అధికారి కార్యాలయాలు ప్రారంబోత్సవ కార్యక్రమం వర్చువల్‌గా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌చే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు సంబంధించి 5 డివిజన్‌లలో ప్రారంభోత్సవాలు జరిగి అందుబాటులోకి వచ్చారని, ఇందుకు సంబంధించి కార్యాలయాల ఏర్పాటు చేయుటకు 5 డివిజనలకు కలిపి రూ.47.50 లక్షలు, కార్యాలయపు ఫర్నిచర్, కంప్యూటర్ల కొరకు రూ.20లక్షలు వెరసి మొత్తం రూ.67.50 లక్షలను జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధులతో మంజూరు చేసి పనులను త్వరతిగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమం లోపు పూర్తి చేయించడమైనదని తెలిపారు. డివిజనల్ స్థాయి కార్యాలయాలు అందుబాటులోకి తీసుకొని రావడం వల్ల పంచాయతీ రాజ్ వ్యవస్థలో మంచి మైలురాయిగా వుంటుందని అదే విధంగా ఈ కార్యాలయాలు పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు సమర్థమంతమైన పాలన, సత్వర పరిష్కార దిశగా వుంటుందని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా జిల్లాలోని అందరు డీడీఓలకు అభినందనలు తెలియజేస్తూ, ఈ చక్కటి కార్యక్రమానికి ఆహ్వానించిన జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఎల్.శ్రీధర్ రెడ్డికి, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, మోహన్ రావు కి, జిల్లా పంచాయతీ అధికారి, డీడీఓ డి.వసుమతికి, ఇతర సిబ్బందికి నా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడి రాళ్లపల్లి గాయత్రీదేవి, డిఎల్‌పిఓ రమణయ్య, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం పరిపాలన అధికారులు మాలకొండయ్య, విజయ్ కృష్ణ వర్ధన్, జడ్పీ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పశు వైద్యశిబిరాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థులు మండలంలోని గండిపాళెం, వెంగళరావునగర్ గ్రామాల్లో జాతీయ సేవా పథకం సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం పశు వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు రాఘవేం ద్రశర్మ, క్రాంతికుమారిలు వ్యాధులతో బాధపడుతున్న పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గడ్డిజాతి రకాలు, వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు అవగాహన కల్పించారు. అనం తరం విద్యార్థులు వ్యవసాయ ప్రదర్శన, రైతు సదస్సు నిర్వహించారు. త్వరలో ఆయా గ్రామాలను దత్తత తీసుకొని సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృ షారెడ్డి, ఆచార్యులు గోపికృష్ణ దుర్గాప్రసాద్, కిషన్జ్, సునీత, శోభరాణి, మాదవి, రాజేశ్వరి, సందీప్, ఏవో విజయ భాస్కర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు సునీత, వెంకటేశ్వర్లు. గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేని పరామర్శించిన వైయస్ అనిల్ రెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా బైపాస్ సర్జరీ చేయించుకొని విశ్రాంతిలో ఉంటున్న రామిరెడ్డిని గురువారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరులు వైయస్ అనిల్ కుమార్ రెడ్డి ప్రతాపరెడ్డి గృహానికి వెళ్లి జరిగిన పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని అనిల్ రెడ్డి కోరుకున్నారు.

## పూడిక తీత పనులు పరిశీలించిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్ నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, చవటమిట్టలో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను గురువారం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించారు. పై కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, 31వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కూకటి హరి యాదవ్, టీడీపీ నాయకులు బత్తల కృష్ణ, ఖాదర్ భాష, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ, సర్టిఫికేట్ పంపిణీ




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** పిపల్ ట్రీ ఫౌండేషన్ నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం ఇటీవల విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరి పాండురంగ స్వామి (జిఎం, స్వర్ణా టోల్‌వే), సంపత్ కుమార్ (వైస్ ప్రెసిడెంట్, పిపల్ ట్రీ ఫౌండేషన్), ఎస్.సురేష్ రెడ్డి (ప్రాజెక్ట్ హెడ్, పిపల్ ట్రీ ఫౌండేషన్), శ్రీ క్రాంతి (సెంటర్ హెడ్) హాజరై విద్యార్థుల ప్రతిభ, కృషిని అభినందించారు. గ్రామీణ యువతకు నైపుణ్యాలను అందించి ఉద్యోగావకాశాలను కల్పించడం లక్ష్యంగా స్వర్ణా టోల్‌వే, పిపల్ ట్రీ ఫౌండేషన్ కలిసి ఈ శిక్షణా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలో కొత్త బ్యాచ్ ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. శిక్షణలో చేరే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం వంటి సదుపాయాలు కల్పించబడతాయని, శిక్షణ తరువాత ఉద్యోగ నియామక మేళా కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## దిత్వా తుఫాను ప్రభావం

### 15వేల ఎకరాల్లో వరి నారు మడులు నీటమునుగు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాను వర్షాలతో మండలంలో 15వేలు ఎకరాలకు పైగా వరి నారు మడులు, అలాగే 300 ఎకరాల్లో నాటిన వరి పంట నీటమునిగినట్లు మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్ రెడ్డి తెలిపారు.రైతులు వెంటనే నారు మడుల్లోని నీటిని బయటకు పంపించాలని, వర్షం తగ్గిన తర్వాత తెగుళ్లు రాకుండా బావిస్టీన్ మందును 1 లీటరు నీటికి 2గ్రాములు చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. రైతులకు రాయితీ ధరలకు వరి విత్తనాలు అందించే చర్యలు జిల్లా అధికారులతో కలిసి చేపట్టినట్లు తెలిపారు.

# లంగ్ క్యాన్సర్ శస్త్రచికిత్సలలో కొత్త దశకు నాంది

**అధునాతన 'యూనిపోర్టల్ వ్యాట్స్ (యు- విఏటిఎస్) సర్జరీ'లో ఫెలోషిప్ పూర్తి : డాక్టర్ కె. వరుణ్ ప్రకాష్**

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తాజా సాంకేతికతలను వేగంగా అందిపుచ్చుకొని ప్రజలకు ఉత్తమ వైద్య సేవలను అందించడంలో మెడికవర్ హాస్పిటల్స్ మరో ముఖ్య ముందడుగు వేసింది. కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె.వరుణ్ ప్రకాష్, ఎంబీబీఎస్, ఎంఎస్, ఎంసిహెచ్ (సర్జికల్ ఆంకాలజీ) ప్రత్యేకంగా లంగ్ క్యాన్సర్, లంగ్ సంబంధిత వ్యాధుల కోసం రూపొందించిన అడ్వాన్స్‌డ్ మినిమల్ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జరీ ఫెలోషిప్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారు. ఈ ఫెలోషిప్‌లో ప్రధానంగా ఉపయోగించిన సాంకేతికత యూనిపోర్టల్ వ్యాట్స్ (యు-విఏటిఎస్) సర్జరీ. సాంప్రదాయ శస్త్రచికిత్సల్లో ఛాతీలో 10-15 సెం.మీ. పెద్ద కోత అవసరం అయ్యేది. అయితే ఈ కొత్త పద్ధతిలో కేవలం 3-4 సెం.మీ. చిన్న కోత ద్వారా సర్జరీ పూర్తి చేసి శస్త్రచికిత్స రిస్క్ తగ్గి, రోగి ఆరోగ్యానికి గణనీయమైన లాభం కలుగుతుంది అని డాక్టర్ వరుణ్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ ప్రకాష్ మాట్లాడుతూ.. 'ఈ చిన్న కోత పద్ధతి లంగ్ శస్త్రచికిత్సల రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చింది అని, రోగులకు నొప్పి తగ్గడం, రికవరీ వేగవంతం కావడం, హాస్పిటల్‌లో ఉండే రోజులు తగ్గడం ఈ టెక్నిక్ అత్యుత్తమతను నిరూపిస్తున్నాయి అని తెలిపారు. లంగ్ క్యాన్సర్ బాధితులకు ఇది ప్రత్యేక ఆశాభావాన్ని కలిగిస్తుంది' అని తెలిపారు. ఈ ఫెలోషిప్ ద్వారా డాక్టర్ వరుణ్ ప్రపంచ స్థాయి నిపుణులతో కలిసి పని చేసి, క్లిష్టమైన లంగ్ శస్త్రచికిత్సలను చిన్న కోతతో, అత్యంత ఖచ్చితత్వంతో ఎలా చేయాలి అన్న దానిపై లోతైన శిక్షణ పొందారు. ముఖ్యంగా, రికవరీ




సమయం తగ్గి,10 రోజుల పట్టే దాని బదులు నుండి 2-3 రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. ఈ వేగవంతమైన రికవరీ కారణంగా గాయం త్వరగా మాని, రోగులు తమ జీవనశైలికి, రోజువారీ కార్యకలాపాలకు త్వరగా తిరిగి చేరవచ్చు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్‌టి పవన్‌కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ వరుణ్ ప్రకాష్ అడ్వాన్స్‌డ్ ఫెలోషిప్ పూర్తి చేయడం మా ఆసుపత్రికి గర్వకారణం అన్నారు. లంగ్ క్యాన్సర్ సహా అన్ని లంగ్ వ్యాధుల శస్త్రచికిత్సలను అత్యాధునిక పద్ధతులతో అందించగలిగే సామర్థ్యం ఇప్పుడు మరింత పెరిగింది అని, చిన్న కోతతో క్లిష్టమైన లంగ్ సర్జరీలు చేయగలగడం రోగుల జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తుంది అన్నారు.

# చేనేత కార్మికులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ బూదాటి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో భారీ వర్షాలకు, తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన చేనేత మగ్గాలను కార్మికులను జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ పరామర్శించారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని నారాయణరెడ్డి పేట లో ఉండే చేనేత కార్మికులను కలిసి వారి యొక్క సమస్యలు చేనేత ప్రతినిధులు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భూదాటి రాధాకృష్ణయ్య, బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. గత వారం రోజులగా నెల్లూరు జిల్లాలో తుఫాను కారణంగా భారీ వర్షాలు నమోదయ్యాయి. ఈ భారీ వర్షాల మూలంగా జిల్లాలో ఉండే చేనేత పరిశ్రమ పూర్తిగా మూతబడింది. చేనేత కార్మికులు గత వారం రోజులుగా మగ్గం మీద ఉన్న నూలు పూర్తిగా తేమకు గురై పని ముందుకు సాగడం లేదు.కొన్ని ప్రాంతాలలో మగ్గం గుంటలోకి నీరు చేరి మగ్గం మీద నూలు మొత్తం తడిచిపోవడం జరిగింది. దినసరి కూలి చేసుకునే కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత నెలలో భారీ వర్షాలు తుఫాను కారణంగా ఒక నెల రోజులు పూర్తిగా పనిని కోల్పోయారు. మరల ఇంకొక తుఫాను చేనేత బాధితుల మీద తీవ్రమైన ప్రభావం చూపినది. గత తుఫాను భారీ వర్షాలకు ప్రభుత్వం ప్రకటించిన తుఫాను సహాయం తక్షణమే అందజేయాలని కోరారు.

# పొంగి ప్రవహిస్తున్న ముదిగేడు వాగు..

**ముదిగేడు-ఇనుకుర్తి మధ్య రాకపోకలు బంద్**

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పొదలకూరు మండలంలోని ముదిగేడు-ఇనుకుర్తి మధ్యనున్న వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో ముదిగేడు-ఇనుకుర్తి గ్రామాల మధ్య రెండు రోజులుగా రాకపోకలు నిలిచి పోయాయి. పొదలకూరు, మర్రిపల్లి, ఇనుకుర్తి గ్రామాలల్లోని వర్షపు నీరంతా ముదిగేడు వాగు వైపు ప్రవహిస్తుండటంతో బ్రిడ్జి పైన నాలుగు అడుగులు నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఫలితంగా రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోడంతో అత్యవసర పనులపై వెళ్లే వారిని ట్రాక్టర్ ద్వారా వాగు దాటిస్తున్నట్లు ఏఎంసీ డైరెక్టర్, టీడీపీ సీనియర్ నాయకుడు అక్కెమ్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ వాగుపై బ్రిడ్జి, ఇనుకుర్తి నుంచి ముదిగేడు వరకు రోడ్డు కూడా మంజూరై ఉందని ఇక్కడ హై లెవల్ వంతెన నిర్మాణం పూర్తయితే రాకపోకలకు ఇబ్బంది



ఉండదని గ్రామస్తులు చెబుతున్నారు. కాగా పొరపాటున ఎవరైనా వాగులో దిగుతారనే ఉద్దేశ్యంతో వాగు దాటకుండా పోలీస్, రెవిన్యూ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పలు డివిజన్‌లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీటి ప్రవాహాన్ని పర్యవేక్షించేందుకు గురువారం వివిధ ప్రాంతాలలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా స్థానిక 47, 48 డివిజన్లు మనుమసిద్ధి నగర్, మన్సూర్ నగర్ ప్రాంతాలలో రోడ్లపై చేరిన వరదనీరు డ్రైన్ కాలువల ద్వారా ప్రవహించేందుకు వీలుగా అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించి పనులను పర్యవేక్షించారు. రోడ్లపై వర్షపు నీరు చేరి వాహనాల రాకపోకలకు అడ్డంకులు ఏర్పడకుండా అన్ని డివిజన్లలో సంబంధిత విభాగం అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జకీర్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

# మర్రిపాడులో 10 సెం.మీ వర్షపాతం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని గురువారం తాసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. వర్షపాతంతో మండలంలోని సాగులో ఉన్నటువంటి పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండల పరిధిలోని వాగులు వంకలు పొంగి పొర్లాయి. ప్రధానంగా చుంచులూరు వద్దనున్న కేతామన్నేరు వాగు ఉధృతంగా ప్రవహించింది. దీంతోపాటుగా సన్ను వారి పల్లె వద్దనున్న బొగ్గేరు, మునకంటేరు వాగులు ఉధృతంగా ప్రవహించడంతో కొన్ని గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరికొన్ని గ్రామాల్లో నివాసాల వద్దకు నీళ్లు చేరి ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని అన్ని గ్రామాల చెరువుల్లోకి వర్షపు నీరు చేరి జలకళలను సంతరించుకుంది. అయితే మండల అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లోని సమాచారాన్ని తెలుసుకుంటూ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# పొదలకూరు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున పొదలకూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నారు. పొదలకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.శివరామ కృష్ణారెడ్డి మాట్లాడు తూ.. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ళ వద్ద నుండి బయటకు రావద్దని సూచించారు. దాదాపుగా మండలంలోని అన్ని వాగులు పొంగి పొర్లుతున్నాయని, పొర్లి ప్రవహించే చప్టాలు, రోడ్లు దాటవద్దని తెలియజేశారు. ప్రమాదాలు జరగకుండా తాగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. లోతట్టు కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. పెన్నా పరివాహక గ్రామాలైన సూరాయపాలెం, విరువూరు, మహమ్మదాపురం గ్రామాలలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు వర్షం తగ్గే వరకు సురక్షితమైన భవనాలలో ఆశ్రయం పొందాలని సూచించారు. తక్షణ సహాయం కోసం పొదలకూరు పోలీస్ వారిని గానీ రెవిన్యూ శాఖ అధికారులను గాని ఫోన్ ద్వారా సంప్రదించవచ్చున్నారు.

# ముంపు వాసులను పునరావాస కేంద్రాల తరలింపు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 30వ డివిజన్ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు ముంపు ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు అధికారులు సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ప్రాంగణంలో పునరావాసం కల్పించారు. పునరావాస కేంద్రంలో బాధితులకు అందిస్తున్న సదుపాయాలను జోరు వానలో సైతం కమిషనర్ గురువారం పరిశీలించి వరద ప్రభావం తగ్గేంతవరకు కేంద్రంలో అన్ని వసతులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలోని చిన్నారులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ.. వారి కుటుంబ వివరాలు, విద్యాబుద్ధులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యకు దూరం కాకూడదని, విద్యతోనే ఉన్నత స్థాయి జీవనం సాగించగలమని చిన్నారులకు కమిషనర్ వివరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రభావానికి గురైన ప్రాంతాలలోని ప్రజలను యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలకు తరలించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# ఆత్మకూరు తాలూకా ఎన్జీవో నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్‌యూనియన్(ఎన్జీవో యూనియన్) ఆత్మకూరు తాలూకా యూనిట్‌కు కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉదయం నుండి రాష్ట్ర, జిల్లా నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. యూనియన్ గురించి, ఉద్యోగుల సంక్షేమం, సమస్యల గురించి వారంతా ప్రసంగించారు. ఎన్నికల అధికారిగా నియమితులైన ఏ.వి.కృష్ణకుమార్, జిల్లా జాయింట్‌సెక్రటరి, సహాయ ఎన్నికల అధికారి సి.హెచ్.రామకృష్ణారెడ్డి, పర్యవేక్షకులుగా వచ్చిన ఎల్.పెంచలయ్యలు ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో పదవికి ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఉద్యోగులందరి ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కృష్ణకుమార్ తదితరులు ప్రకటించారు. ఆత్మకూరు తాలూకా ఎన్జీవో సంఘ అధ్యక్షురాలుగా హెల్త్‌సూపర్‌వైజర్ బి.శైలజ 3వదపా ఎన్నికయ్యారు. ఆమెపట్ల ఉద్యోగులంతా సహకారం చూపి మళ్ళీ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గం :**

▶ 3వదపా అధ్యక్షురాలుగా శైలజ ▶ మహిళా జేఎస్‌గా హైమావతి

ఆత్మకూరు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షురాలుగా బి.శైలజ ఎన్నికకాగా సహాధ్యక్షులుగా షేక్ ముజీబ్‌అహ్మద్, ఉపాధ్యక్షులుగా కె.భాస్కర్‌రెడ్డి, కె.రఘురామ్, కె.ఉత్తయ్య, కార్యదర్శిగా ఆర్.వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శులుగా ఎం.ప్రతాప్‌కుమార్, కె.నిరంజన్, షేక్ షఫీ, సంయుక్తకార్యదర్శి (మహిళ)గా బి.హైమావతి, కోశాధికారిగా బి.సుప్రియలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్‌చార్జ్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయవర్మ, జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, స్థానిక ఉద్యోగులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.స్వర్ణలత, జిల్లా జేఏసి చైర్మెన్ యు.చిన్నమ్మ, వైస్‌ప్రెసిడెంట్ ఇ.కరుణమ్మ జిల్లా కన్వీనర్ నవోదయ మహిళా విభాగం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా వారిని కూడా అభినందించారు.

**నమ్మకాన్ని వమ్ముకానివ్వబోను : అధ్యక్షురాలు శైలజ**

ఆత్మకూరు తాలూకాలోని ఎన్జీవో అసోసియేషన్ సభ్యులందరి నమ్మకాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ వమ్ముకానివ్వబోనని నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన బి.శైలజ పేర్కొన్నారు. 3దపాలుగా తనపై ఎంతో నమ్మకం ఉంచి అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం సంతోషదాయకమన్నారు. అందరి ఆశలు, ఆశయాలకనుగుణంగా తాను పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న ఆత్మకూరు తాలూకాలోని ఎన్జీవోలందరికి పేరుపేరునా కృతజ్ఞతలని శైలజ పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఆదేశాలమేరకు, వారి పిలుపుమేరకు కార్యక్రమాలను సజావుగా నిర్వహిస్తానని శైలజ పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం అవసరమైన ఉద్యమాలను సాగిస్తానని కూడా ఆమె వెల్లడించారు.

**సంక్షేమం, సమస్యలపట్ల స్పందిస్తా : మహిళా జేఎస్ హైమావతి**

ఎన్జీవో సంఘంలోని సభ్యుల సంక్షేమం, సమస్యల పట్ల తాను స్పందిస్తానని నూతనంగా అసోసియేషన్ సంయుక్తకార్యదర్శి(మహిళ)గా ఎన్నికైన బి.హైమావతి పేర్కొన్నారు. తనను ఏకగ్రీవంగా అందరూ ఆమోదం, ఏకాభిప్రాయంతో సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోవడం సంతోషదాయకమని, తాను ఈపదవిలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, సమస్య పరిష్కారానికి, సంక్షేమానికి తనవంతుగా జిల్లా, తాలూకా కార్యవర్గ ప్రతినిధుల సహకారంతో కృషిచేస్తానని ఆమె వెల్లడించారు. తనను ఎన్నుకున్న సభ్యులందరికి పేరుపేరునా ధ్యవాదాలని హైమావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెండుదపాలు ఆత్మకూరు తాలూకా కార్యదర్శిగా పనిచేసిన పదోన్నతిపై వెళ్ళిన బల్లిచంద్రశేఖర్‌ను నూతన కార్యవర్గ ప్రతినిధులు, రాష్ట్ర జిల్లా నాయకులు, మహిళాసంఘ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో తాలూకాలోని ఎన్జీవోసంఘ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గృహమంజూరు పత్రాలను పంపిణీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గురువారం ప్రభుత్వం పేద వర్గాలకు మంజూరు చేసిన పక్కాగృహాల మంజూరుపత్రాలను దేవా దాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన 251మందికి 6.27కోట్ల రూపాయలతో నిర్మించుకోనున్న పక్కాగృహాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. జిల్లాలో 70.95 కోట్ల రూపాయల ప్రభుత్వాల సబ్సిడితో నిర్మించ నున్న పక్కాగృహాలను 2838 మందికి మంజూరయ్యాయని ఆయన చెబుతూ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పక్కాగృహాలను మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగర, పట్టణ ప్రాంతాల్లో ఒక్కో ఇంటినిర్మాణానికి 2.5లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 1.5లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 1లక్షలరూపాయలు వాటాగా



మంజూరు చేశారని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో పట్టణప్రాంతాల్లో 40410 కుటుంబాల స్వంత ఇంటికల నెరవేర్చే దిశగా ఇళ్ళు మంజూరయ్యాయన్నారు. ఇళ్ళులేని పేదలు ఎన్‌డిఏ ప్రభుత్వం కల్పించిన ఈ గొప్పఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ళు మంజూరైన వారు త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని రామనారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం కలుజు వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందువలన అటువైపు ప్రయాణిస్తున్న యువకుడు ప్రమాదవశాత్తు కింద పడడంతో బలమైన గాయం కావడంతో నీటిలో కొద్ది దూరం కొట్టుకొని పోయి అనంతరం స్థానికులు గమనించి బయటికి తీసి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగింది. మృతి చెందిన వ్యక్తి మెహ్రాజ్ యువకుడు (18) నెల్లూరు పొర్లుకట్ట నివాసి అని తెలిపారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ.. ఇక్కడ నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి యువకులు చాలా జాగ్రత్తగా రావాలని తెలియజేశారు. కలుజు వద్ద సెల్ఫీలు మోజులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ట పరచడమే ప్రభుత్వ లక్ష్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరచడం లక్ష్యంగా, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభతరం చేయడం సంకల్పంగా డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో గురువారం డివిఎల్‌డివో కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్తూరు నుండి వర్చువల్‌గా డిఎల్‌డివో కార్యాలయాలను ప్రారంభించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి డిప్యుటి సిఎం పవన్‌కళ్యాణ్‌తో వర్చువల్‌గా మాట్లాడుతూ.. గ్రామీణ వ్యవస్థను మెరుగుపరిచేందుకు సిఎం చంద్రబాబునాయుడు ఆమోదం మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అత్యంత వేగవంతంగా తీసుకున్న సఫలీకృతం చేయడంపట్ల పవన్‌కళ్యాణ్‌కు మంత్రి ఆనం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అని డిడివో కార్యాలయాలకు ఒకేతరహా డిజైన్ రూపొందించి శాశ్వత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పవన్‌కళ్యాణ్‌ను కోరారు. అందుకు తగు చర్యలు అలాగే తీసుకుంటామని పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చారు. డీడీఓ కార్యాలయాల ఏర్పాటుతో దశాబ్దాలుగా ఎలాంటి మార్పులులేని పంచాయతీరాజ్‌వ్యవస్థ పటిష్టవంతమై ప్రజలకు సేవలు మరింత సులభతరం అవుతాయన్నారు. గ్రామాల్లో రహదారులు, త్రాగునీరు, వైద్యం, విద్యారంగ పరంగా కనీసవసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతమవుతాయని ఆయన పేర్కొన్నారు. డిడివో కార్యాలయాల ఏర్పాటుతో ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు లభించడంపట్ల వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆత్మకూరులో 11లక్షలరూపాయలతో తాత్కాలిక భవనాన్ని ఫర్నిచర్‌ను ఏర్పాటు చేశామని, త్వరలో స్వంత భవనాన్ని నిర్మించేలా కృషిచేస్తామని ఆయన వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆత్మకూరు నియోజకవర్గంలో 50కోట్ల48లక్షలరూపాయలతో 719 పనులు పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని,ఉపాధిహామీ నిధులతో562సిమెంటు రోడ్లకు 34కోట్ల రూపాయలు మంజూరు చేశామని ఆయన తెలిపారు. ఇతర నిధులద్వారా 9కోట్లతో 156పనులు ప్రారంభించామన్నారు. అదనంగా మరో 3కోట్లరూపాయలను మంజూరుచేయాలని డిప్యుటి సిఎంను కోరామని ఆయన వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. 27కోట్ల రూపాయలతో గ్రామాలను అనుసంధానం చేస్తూ ఏడు తారురోడ్లు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. వీర్లగుడిపాడుకు రాకపోకలు కల్పించేలా బీరాపేరుపై వంతెన నిర్మాణంకు 25కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, తహశీల్దారు పి.పద్మజాకుమారి, హౌసింగ్ డియి కె.రవికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, తెలుగుదేశం నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, మండల టిడిపి అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మాజీ ప్రధానకార్యదర్శి పల్లవోలు జయాకర్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి



మద్దినేని నారాయణ, వెన్నవాడ, ఆత్మకూరు సొసైటీల చైర్మెన్లు కొల్లి నరసయ్యనాయుడు, పరిటాల సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, సూరా భాస్కర్‌రెడ్డి, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, గంధళ్ళ వేణు, మాదాల శ్రీనివాసులునాయుడు, దగ్గుమాటి శివకోటారెడ్డి, తెలుగుదేశం నాయకులు తలచీరు బాబునాయుడు, తలచీరు సుబ్బరాయుడు (డెయిరిడైరెక్టర్), కోనంకి శ్రీనివాసులునాయుడు, కొండ్రెడ్డి రమణారెడ్డి, ఖాజావలి, వల్లూరు వెంకటరమణారెడ్డి, చంద్రా మల్లికార్జుననాయుడు, పెంచలనాయుడు, ప్రభాకర్‌నాయుడు, గోగిరెడ్డి పెంచలరెడ్డి, షేక్ హుస్సేన్, మంతు యానాదిరెడ్డి, కరేటి హజరత్‌రెడ్డి, పచ్చా పిచ్చయ్యనాయుడు, మల్లికార్జునరెడ్డి, డిఎల్‌డివో రమణయ్య, ఎంపిడివో పి.రఫీఖాన్, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో మధు,హౌసింగ్ ఏయిలు శరత్‌చంద్ర, జమీల్, రాధ, ఏంఏవో కె.కిషోర్‌బాబు, ఐసిడిఎస్ సిడిపివోలు పి.సునీలత, ఎం.పద్మావతి, మస్తాన్‌వలి, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, తోట సుబ్బారావు, తోట సందీప్, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, పలువురు ఎంపిడివోలు, ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాన్ కారణంగా భద్రతా చర్యలు : ఎస్ఐ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాను ప్రభావం వలన కురుస్తున్న భారీ వర్షాల వలన మండలంలోని పలు ప్రాంతాలు రాకపోకలు స్పందించాయి ముఖ్యంగా తురిమెర్ల పీలేరు వాగు ఊటుకూరు మారేడు వాగు తీవ్రంగా పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో మండలంలోని అధికారులు అప్రమత్తమై భద్రత చర్యలు చేపట్టారు అంతేకాకుండా మండలంలోని పలు ప్రాంతాలలో తూర్పు పూండ్ల, అనంతమడుగు దగ్గర కూడా రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ కాంతి కుమార్ వెంటనే స్పందించి భద్రత చర్యలు చేపట్టారు. సైదాపురం మండలంలో ఎక్కడైతే వాగులు ఉన్నాయో అక్కడంతా కూడా ఎక్కువ నీటి ప్రవాహం ప్రవహిస్తుందని ప్రజలు అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైతే ప్రమాదకరమైన వాగులు పొంగిపొలుతున్నాయో అట్టి ప్రాంతాలు వద్ద ఎస్ఐ కాంతికుమార్ తక్షణమే భద్రత చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. ఎస్ఐ కాంతి కుమార్ మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా ఇళ్ళ నుండి ఎవరు కూడా బయటకి రాకుండా ఉండాలని కాలువలు వద్ద గాని ఉండరాదని మండల ప్రజలు అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు పలు సూచనలు సలహాలు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపారు.





# జిల్లాలో కుండ పోత వర్షం

- అస్తవ్యస్తంగా జన జీవన
- జలమయం అయిన నెల్లూరు నగరం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్‌తో గతవారం రోజులుగా చేదురు మధురుగా కురిసిన వర్షం దిత్వా తుఫాన్ ప్రభావంతో మూడు రోజులనుంచి నెల్లూరు జిల్లాను తడిసి ముద్ద చేసింది. తుఫాన్ బలహీనపడిందని వాతావరణశాఖ ప్రకటించిన దాని ప్రభావంతో ఆకస్మిక వరదలు వస్తాయని అప్రమత్తంగా ఉండాలని సూచించిన క్రమంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని వాగులు వంకలు చెరువులు నిండు కుండలా మారిపోయాయి. సోమశిల, కండలేరు జలయాలకు నీరు చేరుతుంది.. దీంతో జిల్లాలోని అన్ని ప్రాంతలోని చెరువులు నిండాయి. సోమ, మంగళ బుధవారాలలో కురిసిన భారీ వర్షం నెల్లూరు గూడూరు ప్రాంతాలను ముంచెత్తింది. దీంతో జాతీయ రహదారి వెంకటాచలం మనోబోలు రహదారులు జలమయమయ్యాయి. ఇక బచెముదుగుంట బుజబుజ నెల్లూరు మీదుగా నెల్లూరుకు వచ్చే రహదారిపై వర్షపు నీరు ప్రవహించింది. ఇక గురువారం ఉదయం నుంచి మొదలైన వర్షం కమ్ముకున్న మబ్బులతో నెల్లూరు నగరం చీకట్లోకి వెళ్లి పోయింది. దాదాపు రెండున్నర గంటల పాటు కురిసిన భారీ వర్షం నగరానినీటి తో దిగ్బంధనం చేసినట్లు అయింది. నెల్లూరు రంగనాయకుల పేట పెన్నా వారధికి ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటి పెన్నా ఉరకలేస్తుంది. సందర్శకులు వచ్చి వీక్షిస్తున్నారు.

# బ్రాహ్మణక్రాకలో ఘనంగా వంటేరు పుట్టినరోజు వేడుకలు

**మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కార్యకర్తలు**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం జలదంకి, బ్రాహ్మణక్రాక పరిసరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బ్రాహ్మణక్రాక గ్రామ పంచాయతీ పరిధిలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు, చర్చిలలో ప్రార్థనలు, మసీదులలో మతపెద్దలు ప్రత్యేక దువాలు (ప్రార్థనలు) నిర్వహించారు. వంటేరు వేణుగోపాల్ రెడ్డికి ఆయురారోగ్యాలు, రాజకీయ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటూ ఈ సర్వమత ప్రార్థనలు జరిపారు. బ్రాహ్మణక్రాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆయన అభిమానులు పెద్ద ఎత్తున సమావేశమై తమ నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి, తమ సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. వరదారెడ్డి గిరిజన కాలనీలో ఏర్పాటు చేసిన మరొక కార్యక్రమంలో, వేణుగోపాల్ రెడ్డి అభిమానులు భారీ కేక్ను కట్ చేసి, కాలనీ వాసులకు, మహిళలకు, పిల్లలకు పంపిణీ చేశారు. అనంతరం అందరికీ మిఠాయిలు (స్వీట్లు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీటమునిగిన పొగాకుపంట



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలో దిత్వా తుపాన్ ప్రభావంతో జగన్నాథం నరశింహులుకు చెందిన ఆరు ఎకరాల పొగాకు పంట నీటమునిగింది. ఇటీవలనే ఆయన తనపొలంలో పొగాకుపంట సాగుచేశారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీగా వర్షాలు కురిసినందున ఈ పైరు నీటమునిగింది. దాదాపు ఒక లక్షరూపాయల వ్యయంతో ఆయన పొగాకును నాటారు. నీటమునగడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని, సమీపపొలాల వారు తమ పొలంనుండి నీటిని వెలుపలకు పంపేందుకు సమ్మతించకుండా అడ్డుకున్నారని ఆయన ఆవేదనతో తెలిపారు. అధికారులు పరిశీలించి తమ పంట నష్టాన్ని అంచనావేసి నష్టపరిహారం ఇవ్వాలని, తమ పొలంనుండి నీటిని వెలుపలకు పంపించేలా అవకాశం కల్పించాలని నరశింహులు కోరారు.

## మాజీ కౌన్సిలర్‌ను సత్కరించిన ఆర్యవైశ్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ కౌన్సిలర్, ఆర్యవైశ్య నాయకులు కనుమల్లపూడి వెంకట నారాయణ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఆయనను పలువురు సత్కరించారు. అభిమానులు రైల్వే రోడ్‌లో ఉన్న వారి గృహానికి వెళ్లి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి, సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధి భాగస్వామ్యానికి సూక్ష్మ రుణాలు : డీపీఎం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా జీవనోపాదుల విభాగంలో చిరు వ్యాపారస్తులకు సూక్ష్మ రుణాలు మంజూరు చేస్తుందని డిపిఎం మధుసూదన్ అన్నారు. గురువారం సంఘమిత్ర కార్యాలయంలో శిక్షణ పొందిన మైక్రో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లతో సూక్ష్మ రుణాల అభివృద్ధి ప్రణాళిక పైన సమీక్ష సమావేశాన్ని జరిపారు. జీవనోపాదుల ఏపీఎం నాగేంద్రప్రసాద్, స్థానిక ఏపిఎం నిర్మల, సీసీలు సంఘమిత్ర కార్యవర్గం హాజరు కావడం జరిగింది. 300 మందికి రుణాలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో ముత్తుకూరు సంఘమిత్ర కార్యాలయాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందన్నారు. 18నెలల్లో లక్ష్యాన్ని సాధించాలని డిపిఎం పేర్కొన్నారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీలకు భోజనం ప్యాకెట్లు అందజేత

● సర్పంచ్ పల్లికొండ పెంచల ప్రతాప్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కురుస్తున్న భారీ వర్షాలతో జీవనోపాధి కోల్పోయిన వల్లూరు పంచాయతీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం భోజనం సదుపాయాన్ని కల్పించారు. రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్ మెట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ పల్లికొండ పెంచల ప్రతాప్, వైఎస్ఆర్సిపి నాయకులు పోచారెడ్డి చెంగారెడ్డి సంయుక్తంగా మీడియాకు తెలియజేశారు. బాధితుల నివాస గృహాలకు వెళ్లి భోజనం అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరుని చెంత వంటేరు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి గురువారం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కూటమి ప్రభుత్వం అందరికీ ఆమోదయోగ్యమైన పాలన అందించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ దేవదేవుడు వెంకటేశ్వరుని ఒంటేరు ప్రార్థించారు.

## నిందితుడికి రిమాండ్

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పుల్లాయపల్లి ఎస్సీ కాలనీ సమీపాన గల అటవీ ప్రాంతం లో వదిన, మరదలిపై గొడ్డలితో దాడి చేసిన బొబ్బా ఆదినారాయణకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి గురువారం తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పర్చగా న్యాయాధికారి అంజయ్య ఈనెల 17వ తేదీ వరకు రిమాండ్ విధించగా జైలుకు తరలించామన్నారు.

## మృతదేహం ఆచూకీ లభ్యం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయంలో గత మూడు రోజుల క్రితం గల్లంతైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్పూర్ జిల్లా సగన్య గ్రామానికి చెందిన సౌరభకు మార్ మృతదేహం గురువారం లభ్యమైంది. ఎస్ఐ అలా శ్రీను ఆధ్వర్యంలో మత్స్యకారులు జలాశయం నీటిలో మూడు రోజులుగా గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్గం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాకేంద్రంలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ఇటీవల జరిగిన పెంచలయ్య హత్య కేసు నేపథ్యంలో, పెంచలయ్య కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ అజిత వేజండ్ల గురువారం పరామర్శించారు. కుటుంబం ఎదుర్కొంటున్న మానసిక వేదనను అర్థం చేసుకుని, వారికి అన్ని విధాలా త్వరితగతిన చట్టపరమైన సహాయం, రక్షణ మరియు న్యాయం అందించబడుతుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. పెంచలయ్య హత్య ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోందని, ఇప్పటికే ప్రధాన ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారి పాత్ర గురించి లోతుగా విచారణ కొనసాగుతుందని తెలిపారు. పరామర్శ అనంతరం, ఎస్పీ పెంచలయ్య కుటుంబ సభ్యుల చేతుల మీదుగా గంజాయి వ్యతిరేక అవగాహన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారి పిల్లలతో ఎస్పీ మాట్లాడుతూ.. పెంచలయ్య ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగించడంలో జిల్లా పోలీసులు అన్ని విధాలా ముందు ఉండి సహకరిస్తామని తెలియపరుస్తూ.. వారి కుమారులకు,



కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 112కు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలపగలరని సూచించే పోస్టర్లను వారి పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

# కండలేరు స్పిల్ వే గేట్లు ఎత్తేందుకు సన్నాహాలు





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** కండలేరు డ్యాం వద్దకుగురువారం చేరుకుని గేట్లను పరిశీలించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్డీఓ నాగ అనూషా, సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు వున్నారు. ఈ సందర్భంగా గేట్లు ఎత్తే సమయంలో జనరేటర్ మొరాయించందంతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనలతో యుద్ధప్రాతిపదికన రాజగోపాల్ రెడ్డి జెనరేటర్ తెప్పించారు. చీకటి పడిన తర్వాత కూడా అక్కడే ఉండి పొదలకూరు టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పులిపాటి వెంకట రత్నం, బొద్దులూరు మల్లికార్జున నాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, పులిపాటి వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి పనులను పర్యవేక్షించిన రాజగోపాల్ రెడ్డిపర్యవేక్షంచారు.

# దశాబ్దాల కల త్వరలో నెరవేరనుంది

- పొట్టేపాళెం కలుజు మీద బ్రిడ్జికి వచ్చే నెలలో శంకుస్థాపన
- రూ.4.80కోట్లతో పొట్టేపాళెం కలుజు మీద బ్రిడ్జిని నిర్మిస్తున్నాం
- టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం కలుజు ప్రాంతాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయని తెలియజేశారు. అలాగే మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా పొట్టేపాళెం కలుజు మీద బ్రిడ్జిని నిర్మించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, మంత్రి రామాయణ రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ నేరెళ్ల నారాయణ, దేవరపాలెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి అశోక్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కందల హరి యాదవ్, టీడీపీ నాయకులు అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జంగం సురేష్, నేరెళ్ల బాలకృష్ణ, పెంచలయ్య, నావాజ్, మల్లి, వెంకటరమణ, అలియాస్, షఫీ, నరసయ్య, పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, సీనయ్య, నరసింహ, శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా నక్ష ప్రాజెక్ట్ : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో జరుగుతున్న నక్ష ప్రాజెక్టు కార్యక్రమం పనితీరును కమిషనర్ వైఓ నందన్ గురువారం పరిశీలించారు. నక్ష ప్రాజెక్ట్ కార్యక్రమం పురోగతిని సంబంధిత విభాగం టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నక్ష ప్రాజెక్టు నిర్వహణను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్దేశించాయని, ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టు నిర్వహణను చేపట్టి నగరవ్యాప్తంగా అన్ని భవనాలను నక్ష ప్రాజెక్టు సర్వే ద్వారా నిర్దేశించిన సమయంలోపు మ్యాపింగ్ చేయించాలని వార్డు ప్లానింగ్ సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.

### పగుళ్లతో బలహీనమవుతున్న

## ఎంపీడీవో కార్యాలయం

- బిక్కు బిక్కుమంటున్న సిబ్బంది



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం భవనంపై స్లాబ్‌లో ఏర్పడిన పగుళ్ల కారణంగా పెచ్చులు ఊడి పడుతున్న సంఘటన అధికారులు, ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. కార్యాలయానికి వచ్చే ప్రజలకు, సిబ్బందికి ఇది ప్రమాద సూచనగా మారుతోంది. భవనం మిద్దెపై నీరు నిల్వ కావడం, ఆ నీరు రాడ్ల వరకు చేరి స్లాబ్ బలహీనపడటం ఈ సమస్యకు ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. పెచ్చులు ఊడటం వంటివి భవనం బలం తగ్గుతున్న సంకేతాలుగా కనిపిస్తున్నాయి. అయితే, ఇది పెద్ద నిర్మాణ లోపం కాదని, తక్షణ సంరక్షణ చర్యలు చేపడితే భవనాన్ని పూర్తిగా కాపాడవచ్చని ఇంజినీర్లు సూచిస్తున్నారు. మిద్దెపై నీరు నిల్వ కాకుండా సరైన అవుట్‌లెట్‌లు ఏర్పాటు చేయడం, పగుళ్లను బలపరచడం వంటి పనులు చేస్తే భవనం మరింత కాలం మన్నికగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు రోజూ ఉపయోగించే కార్యాలయం కావడంతో, సంబంధిత శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి.

## నీట మునిగిన చేనేత కార్మికుల ఇల్లు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ బీసీ కాలనీ నందు తుఫాను ప్రభావం వలన చేనేత కార్మికుల ఇళ్లల్లో నీరు రావడంతో చేనేత మగ్గాల మీద ఉన్న నూలు పూర్తిగా తేమకు గురై పనికి రాకుండా పోయాయి. ఈ తుఫాను ప్రభావం వలన నెల రోజులు పూర్తిగా పనిని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని చేనేత కార్మికులు తెలిపారు. అలాగే తక్షణమే ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉండి సాయం చేయాలని కోరుకుంటున్నారు. గ్రామ అధికారులు బీసీ కాలనీ లోని చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

